# Valedictory of “Outreach Programme” conducted by Dept. of English and Communications

**తేది:04.09.2020**

ద్రావిడ విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖలో స్టడీస్ ఇన్ ఇంగ్లీష్ అండ్ కమ్యునికేషన్ స్కిల్స్‌పై పది రోజుల ఆన్‌లైన్ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్ శుక్రవారంతో ముగిసింది. ఈ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌లో భాగంగా పది రోజుల పాటు ఇంగ్లీష్ గ్రామర్, లిటరేచర్, కమ్యునికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూలపై అవగాహన, ఎం.ఏ ఇంగ్లీషు కోర్సు అభ్యసిస్తే వచ్చే ఉద్యోగ అవకాశాలు వంటి వివిధ అంశాలపై ప్రతి రోజూ రెండు గంటల పాటు గూగుల్ మీట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి దాదాపు 400 మంది పాల్గొన్నారు.

ఈ ముగింపు సమావేశంలో వర్శిటీ ఇన్‌చార్జ్ వైస్-ఛాన్సలర్ ఆచార్య టి.అనురాధ గారు మాట్లాడుతూ... ఈ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్ ద్వారా ఆంగ్లశాఖ చేపట్టిన కార్యక్రమం బాగా విజయవంతం అయిందన్నారు. అనంతరం ఆన్‌లైన్‌లో విద్యార్థులతో వైస్-ఛాన్సలర్ అభిప్రాయ సేకరణ చేశారు. కోవిడ్-19 దృష్ట్యా ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా ద్రావిడ విశ్వవిద్యాలయం చేపడుతుందన్నారు.

ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.సుశీల గారు మాట్లాడుతూ... ఈ కార్యక్రమం ప్రతి విద్యార్థికి ఆంగ్ల భాషలో తమ నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకునేందుకు దోహదపడిందని అన్నారు.

వర్శిటీ డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్రీనివాస్ కుమార్ గారు మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయ విద్యార్థులు కూడా ఎక్కువ సంఖ్యలో పాల్గొనడం సంతోషకరమన్నారు.

ఆంగ్ల శాఖాధ్యక్షులు ఆచార్య సి.హెచ్ఎ.రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ... పది రోజుల ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగం అధ్యాపకులు ప్రతి అంశంపై విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంగ్ల శాఖ బిఓఎస్ ఛైర్మన్ ఆచార్య బి.తిరుపతిరావు, అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఆర్.దైవదత్తం, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పి.మురళీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


DRAVIDIAN UNIVERSITY
SRINIVASANAM ,KUPPAM -517425 -AP



